
# శృంగార కథ



**అడల్ట్స్ ఓన్లీ కథ!**

## రజని

సాయంకాలం సెలవంటూ వెళ్లిపోతూ రాత్రిని ఆహ్వానించింది. ధాత్రిని ఆక్రమించుకున్న రాత్రి... ఆకాశంలో గుమిగూడిన మబ్బులను చూసి, తనకు తోడుగా రమ్మని ఆహ్వానించింది. ఓ మబ్బు ఒళ్లు విరుచుకుంది. ఓ చినుకు నేలపైకి గెంతింది. క్షణాల్లో చినుకులు జనాన్ని వణికిస్తూ భూమ్మీదకి దూకుతున్నాయి. వర్షం నగరాన్ని తడిపేస్తోంది. నగరానికి స్నానం చేయిస్తోంది.

★ ★ ★

గ్లాసుడోరు మీద పడిన వర్షం చినుకులు, ఆ గ్లాసు మీదుగా జారుతూ వుంటే ఆ దృశ్యం గమ్మత్తుగా వుంది. నాలుగు జంటలు విశ్రమించడానికి సరిపడా వున్న ఆ పడగ్గది మధ్యన పెద్ద మంచం వుంది. ఆ పక్కనే ఫైర్ ప్లేస్. దాని ముందు కూచుని అతను ఫైర్ ప్లేస్ వెచ్చదనాన్ని ఎంజాయ్ చేస్తున్నాడు. అతనికి వర్షమంటే ఇష్టం. వర్షంలో రొమాన్స్ అంటే యిష్టం. బయట కురిసే వర్షాన్ని చూస్తూ రొమాన్స్‌ని ఎంజాయ్ చేయడం అతనికో రొమాంటిక్ మెమోరీ!

ఓసారి తల తిప్పి మంచం వైపు చూసాడు. మంచం మీద, మెడ వరకూ బెడ్‌షీట్ కప్పుకుని నిద్రపోతూ వుందామె. ముప్పయ్యేళ్లు దాటినా చెక్కు చెదరని అందం. ఆమె ఉఛ్వాస నిశ్వాసాల కదలికల వల్ల ఎత్తయిన గుండెలు లయబద్ధంగా కదులుతున్నాయి.

అతను ఫైర్ ప్లేస్ మంటకు రెండు చేతులూ తగిలించి, ఆ వెచ్చదనాన్ని ఆమె రెండు చెంపలకూ పాకించడానికి ఆమెను సమీపించాడు. ఆమె రెండు చెంపలకు తన రెండు అరచేతులు ఆన్చాడు. ఒక్క క్షణం ఆమెలో చిన్న కదలిక. అతను ఆమె కాళ్ల దగ్గరకి వచ్చాడు. కాళ్లకు చుట్టేస్తూ బెడ్‌షీట్ అంచు.

బెడ్‌షీట్ లోపల ఏ ఆచ్ఛాదనా లేదన్న విషయం గుర్తొచ్చి అతని ఒళ్లు వేడెక్కింది. నరాల్లో షాట్

సర్ప్రైజ్ కలిగిన ఫీలింగ్. బెడ్‌షీట్ అంచును పట్టి లాగాడు. బెడ్‌షీట్ కిందికి జారుతుంటే అతని ఒంటిని కోటానుకోట్ల స్వేదబిందువులు ఆక్రమించు కున్న ఫీలింగ్. పసిమితో పోటీ పడే ఆమె అనాచ్ఛాదిత దేహం అతన్ని మోహావేశపూరితుడ్ని చేసింది.

మెదడు నరాలు చిట్లిపోయే ఉద్వేగం. రోజా చూసే అందాలే. ఈ అందం, ఈ శరీరం తనకు కొత్త కాదు. అతనామె పిడికెడు నడుమును, తన పిడికిట్లో ఇముడ్చుకున్నాడు. ఎన్నిసార్లు పట్టుకుంటే జారి పోయే ఈ శరీరమ్మీద ముద్దుల ముద్రలు వేయ లేదూ?

ఆమె కళ్లు తెరిచింది. అతడిని ఆహ్వానిస్తున్నట్టు రెండు చేతులు చాచింది. అతను వెళ్లి పడగ్గది కిటికీలు తెరిచాడు. వర్షం చినుకులు తాలూకు తుంపర లోపల పడుతోంది. ఆమె పక్కనే చేరాడు.

వర్షం ఎక్కువవుతోంది. వారిలో కోరిక అధికమ వుతోంది. ఫైర్ ప్లేస్ సైతం ఆ దృశ్యం చూసి విస్తుపో తోంది.

సరిగ్గా అప్పుడు...

★ ★ ★

పెన్ని పక్కన పెట్టి ఓ క్షణం తల వెనక్కి వాల్చి కళ్ళు మూసుకున్నాడు ప్రద్యుమ్న. అతనో కమర్షియల్ రైటర్. రాయడానికి రాత్రిని ఆహ్వానించడం అత నికి అలవాయితీ. ఆలోచన ముందుకు సాగనప్పుడు, అనుకున్న పదాలు పడన ప్పుడు..అలా తల వెనక్కి వాల్చి కళ్ళు మూసుకుంటాడు.

రెండు గంటల నుంచి భర్తను గమని స్తూనే ఉంది ప్రహేళిక. రచనను తప స్సులా భావిస్తూ రాత్రిళ్ళు అక్షరయజ్ఞం చేసే భర్తను చూస్తే ఆమెకు ముచ్చటే స్తుంది. ఏకధాటిగా అలా రాసుకుంటూ వెళ్తోంటే, అతడిని అలాగే చూస్తుండి పోవాలనిపిస్తుంది. అప్పుడప్పుడు అతడి జుట్టు చెరిపేసి, అతడి వెన్నగా వెళ్ళి అత డిని గట్టిగా వాటేసుకుని ముద్దు పెట్టుకో వాలని కూడా అనిపిస్తుంది.

ప్రహేళిక లేచి భర్త దగ్గరికి నడిచింది.

''కాఫీ కావాలా?'' అడిగింది అతని తలమీద చేయి వేస్తూ.

భార్య వైపు చూసేడు ప్రద్యుమ్న. తను రాసుకుంటూ వుంటే మెలకువగా ఉండి తనవైపే చూస్తూ ఉండే భార్యంటే అతనికి ఇష్టమే కాదు, బోల్డు ప్రేమ కూడా.

చప్పున భార్యను దగ్గరకు లాక్కుని ఆమె నడుం ఒంపు వైపు తన చేతిని పోని చ్చాడు. అక్కడ ఆమె చీర చెంగు అడ్డు తగిలింది. ప్రహేళిక వెంటనే ఆ చీరచెంగు అడ్డు తొల గించి భర్త ప్రయత్నాన్ని సుగమం చేసింది.

''అందుకే నువ్వంటే నాకిష్టం ప్రహీ...'' అన్నాడు ఆమె గుండెల మధ్య తలపెడుతూ.

''ఎందుకు... అడ్డు తగిలిన చీరచెంగును తప్పిం చినందుకా?''

''కాదు, నా మనసులోని కోరికను, పెదవి దాటక ముందే గ్రహించి, నాకనుకూలంగా మారే ప్రయత్నం చేసినందుకు''

''మీ ఇష్టాలన్నీ నావే..'' అంది అతని తలను గట్టిగా హత్తుకుంటూ.

''ప్రహీ...శృంగారకథ రాయలేకపోతున్నాను'' అన్నాడు సిన్సియర్‌గా.

''శృంగార కథల స్పెషలిస్టు కదా..మీరు రాయలేక పోవడమేమిటి? మీకో విషయం తెలుసా... ప్రారంభంలో మీ కథలు చదివి పెద్ద కన్‌ఫ్యూజ న్‌కు గురయ్యేదానిని. కామెడీ, సెంటిమెంట్, క్రైమ్...ఇలా డిఫరెంట్ కథలు రాస్తోంటే అసలు మీరు ఒక్కరేనా...వేరు వేరా? అని అనుకునేదాన్ని. మీ శృంగారకథలు చదివి మా ఫ్రెండ్సయితే నా ముందు మొహం చిట్లించి, తర్వాత తీరిగ్గా ఇంటికి వెళ్ళి చదు వుకునేవాళ్ళు...

నిజం చెప్పమంటారా? మీరే నాక్కాబోయే భర్తని తెలిసేక, చిన్నపాటి ఉద్వేగం...నన్నందరూ ఫ్రిజిడ్ అనేవాళ్ళు''

''మరిప్పుడా ఫ్రిజిడిటీ ఏమైంది?''

''ఫస్ట్‌నైట్..మీ సాహచర్యంతో పోయింది. గాయబ్...ఇట్స్‌గాన్..'' అంది నవ్వుతూ.

''కానీ, నా శృంగార కథలకు ఫ్రిజిడిటీ సోకిందే మోననిపిస్తూంది''

''ఎందుకు?''

## వింతేముంది?

**తారలు ఎవరితో ఎప్పుడు ఫ్రెండ్‌షిప్ చేస్తారో వారికే తెలియదు. ఫర్దీన్‌ఖాన్ నాకు మంచి ఫ్రెండ్ అంటోంది సెలీనాజైట్లీ. 'ఫర్దీన్‌లో మీకు నచ్చే గుణాలేమిటి?' అని అడిగితే 'జోవియల్‌గా ఉండే ఫర్దీన్ అంటే అమ్మాయి లెంతో ఇష్టపడతారు. అతని కళ్ళు ఎన్నో కొత్త బాసలు చెబుతాయి. ఛార్మింగ్ పర్సనాలిటీ అతని సొంతం. ఫర్దీన్ నాకు రెండేళ్ళుగా తెలుసు. ఎంతో అమాయకుడిగా కన్పించే ఫర్దీన్ అమ్మాయిలకి కలలో కన్పించి కవ్విస్తాడు. అందర్నీ ఆకట్టుకునే వ్యక్తిత్వం అతనిది" అంటూ తెగ చెప్పుకుపోతోంది సెలీనా. ఇష్టమైన వారి గురించి ఇలా చెప్పడంలో వింతేముంది?**



''అదే సెక్స్..పాత్రలు మారు తాయి. అదే రొమాన్స్...మనుష్యులు మారతారు. పాఠకులు ఇంకా ఎంత కాలం థ్రిల్ ఫీలవుతారు?''

''మీరే ఏదో కథలో ఓ చోట రాసారు గుర్తుందా...ప్రపంచంలో సెక్స్, డబ్బు ఎప్పుడూ ఫ్రెష్‌గా వుంటాయని రాశారు''

''నేను రాయలేకపోతున్నానేమో... రాయడంలో మొనాటనీ వస్తుం దేమో..''

''అదేంకాదు. అయినా ఫీలై లేదా అనుభవించి రాస్తే ఉండే మజా వేరే కదా. మీరు ఆ యాంగిల్‌లో ఎందుకు ఆలోచించరు?''అంది అతడ్ని రెచ్చగొ డుతూ.

''నేనేది రాసినా ఫీలయ్యే కదా రాస్తుంటా'' ప్రద్యుమ్న అన్నాడు.

''ఇప్పుడు ఫీలైతే ఇంకా బావుంటుందేమో కదా.'' అంది మంచం మీద వెల్లకిలా పడుకుంటూ. అలా పడుకున్నప్పుడు ఆమె పొట్టమీద ఆచ్ఛాదనగా ఉన్న కొంగు తప్పుకుంది...(అ) ప్రయత్నంగా!

మంచం దగ్గరికి వచ్చి, మోకాళ్ళ మీద కూచుని, ఆమె పొట్టమీద గడ్డం ఆన్చాడు. ప్రహేళిక తన కళ్ల జోడు తీసి పక్కన పెట్టింది.

''మగవాళ్ళు బట్టతలతో ఉంటే హుందాగా, హ్యాండ్‌సమ్‌గా ఉంటారని అమెరికా వాళ్ళు ఓ సర్వేలో చెప్పారుట. నాకు మాత్రం అమ్మాయిలు నీలా కళ్ల జోడు ఉంటే అందంగా అనిపిస్తారు ప్రహేళికా. నీకో విషయం చెప్పనా...?''

''చెప్పండి'' అంది.

''నేను నీ కనెప్పల మీద ముద్దుపెట్టుకునేప్పుడు..నీ పెదవుల మీద ముద్దుపెట్టుకునేటప్పుడు కళ్లజోడు తీసి నువ్వు కళ్ళు మూసుకుంటావు చూడు...అబ్బ...అప్పుడెంత అందంగా ఉంటావో...'' ఆమె వైపు టెంప్టింగ్‌గా చూసి అన్నాడు.

''మీకు పెదవులతో నడవడం ప్రాక్టీస్ కదా...'' అంది. అతనికామె మాటల్లోని అంతరార్థం అర్థమైంది.

## ప్రేమకథ

**ఐశ్వర్యారాయ్ కొత్త చిత్రం విభిన్నమైన ప్రేమ కథాంశంతో రూపొందుతోంది. బాగా పాపులర్ అయిన నవలల్ని సినిమాలుగా తీసి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారిప్పుడు. 'సర్వసతీచంద్ర' పేరుతో సతీష్ కౌశిక్ రూపొందిస్తున్న కొత్త చిత్రంలో ఐస్ హీరోయిన్‌గా నటిస్తోంది. బెంగాలీ నవలాకారుడు గోవర్థనమ్ త్రిపాఠీ నవల ఆధారంగా నిర్మిస్తున్న చిత్రమిది. 'ఐశ్వర్యారాయ్ ఇమేజ్‌కి తగ్గ చిత్రమిది. ఈ చిత్రంలో ఆమె పాత్ర చాలా అందంగా ఉంటుంది. ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది' అని చెబుతున్న సతీష్ కౌశిక్ మాత్రం మిగిలిన విషయాలు వెల్లడించడం లేదు. అన్నట్టు ఈ చిత్రాన్ని డైనమిక్ యంగ్ లేడీ ఏక్తాకపూర్ నిర్మిస్తోంది. ఇన్ని ప్రత్యేకతలున్న ఈ చిత్రం గురించి అంతా ఆసక్తిగా ఎదురుచూడడం విచిత్రమేం కాదు కదా!**



పెదవులను పాదాలుగా మార్చాడు. ఒక్కో అడుగు...

తన పెదవులను చేతులుగా మార్చాడు. రెండు పెదవులను రెండు చేతులుగా మార్చి, బ్లౌజు హుక్స్ తప్పించే ప్రయత్నం చేశాడు.

ఒకటి...

రెండు...

మూడు...రెండు...ఒకటి... మొదటి హుక్ ఊడింది. ఆ తర్వాత చక్కిలిగిలి...గిలిగింతలై..కిలికించితాలయ్యాయి.

బిడియాలు వదిలి..సిగ్గుకు తిలోదకాలిచ్చి...కోరిక పెరిగి, ప్రేమ ఉధృతమై...కాంక్ష మహోధృతమై...వాళ్ళ మనో శరీరాలను ఆక్రమించుకుంటున్నాయి.

★ ★ ★

ఒక్క ఉదుటున లేచాడు ప్రద్యుమ్న.

అప్పటివరకూ అతన్ని హత్తుకుని మత్తులో ఉన్న ప్రహేళిక ఉలిక్కిపడి అడిగింది ఏమైందంటూ.

అతనలాగే లేచి, టేబుల్ దగ్గరకి వెళ్లాడు. పక్కనే స్టాండ్ మీద ఉన్న లుంగీ చుట్టుకున్నాడు. ప్రహేళిక తప్పనిసరి పరిస్థితిలో బెడ్‌షీట్‌ని చుట్టుకుని భర్త దగ్గరకి వెళ్లింది.

అప్పటికే సీరియస్‌గా రాసుకుంటున్నాడు అతడు.

అతను రాస్తోంటే తదేకంగా అలానే చూస్తుండిపోయింది. ఆ ఏకాగ్రత... ఆ తపన...ఆ తపస్సు నచ్చుతాయి ఆమెకు.

ఒకటి...రెండు..మూడు..దాదాపు తెల్లవారుఝాము వరకూ అలానే రాస్తూండిపోయాడు.

అతడ్ని ఏమాత్రం డిస్టర్బ్ చేయకుండా అలాగే చూస్తూండిపోయింది. అంత చలిలోనూ అతనికి మొహం మీద స్వేదం అలుముకుంది. అలానే బెడ్‌షీట్‌ని ఒంటికి చుట్టుకుని వెళ్ళి అతని మొహానికి పట్టిన చెమటను తుడిచేసింది.

అప్పుడు రాయడం ఆపి...తలెత్తి ఆమె మెడ ఒంపులో తలపెట్టాడు.

''ఏంటి ఏమైంది...'' అడిగింది.

అతను మాట్లాడలేదు. అలాగే ఆమెను మంచం దగ్గరికి తీసుకెళ్ళి, ఆమె ఒంటిమీద ఉన్న బెడ్‌షీట్‌ని తొలగించాడు. అలాగే ఆమెను చుట్టుకుపోయాడు. ఆమె మెత్తని నునుపైన శరీరం అతని కాంక్షాపూరిత కౌగిలిలో నలిగిపోతోంది. అయినా ఆమెకు ఆనందంగానే ఉంది. అతని నడుం చుట్టూ చేయి వేసింది.

''థాంక్యూ ప్రహీ...

నీతో ప్రతీ అనుభవం కొత్తగా ఉంటుంది. ప్రతీ అనుభూతి వైవిధ్యంగా ఉంటుంది. క్షీరసాగరమథనంలో హాలాహలం మొదలు అమృతం వరకూ వచ్చాయి. స్త్రీ సాంగత్యమథనంలో మధురోహలు...మధురానుభవాలు..అనుభూతులై వస్తాయి. కాంక్ష పురివిప్పాలే గానీ కోరికలన్నీ కథా కథనకుతూహలాలే. నీతో ప్రతీ అనుభవం ఓ శృంగారకథే. భార్య శరీరంలో ఎన్ని శృంగారకథలో. సృష్టి ఉన్నంతవరకూ అనివార్యమైన, అమృతసమానమైన, మధురోహపూరితమైన..ఈ సరసం...'' అతను ట్రాన్స్‌లో ఉన్నట్లు చెప్పుకుపోతున్నాడు.

''మహానుభావా...అవతల కోడి కూయడానికి ఒళ్ళు జలదరించుకుంటోంది.'' అంది అతనికి అర్థమయ్యేలా ఒళ్ళు విరుచుకుంటూ. ఆ ఒంటి విరుపులోని మెరుపు అతడ్ని శృంగార యుద్ధానికి సమాయత్తం చేసింది.

ఆపై ఒక్క క్షణం కూడా వృధా చేయలేదు అతగాడు. అతగాడిని ఊపిరి కూడా తీసుకోనివ్వలేదు ఆమె...అద్దంలోని వాళ్ళ ప్రతిబింబాలను చూసి పడగ్గది గోడలకు బిగుసుకుపోయిన శృంగార తైలవర్ణ చిత్రాలు సిగ్గులొలుకుతున్నాయి. కులుకులొలుకుతున్నాయి.

★ ★ ★

బద్ధకంగా భర్త శరీరం నుంచి విడివడి, బాత్రూంలోకి వెళ్ళొచ్చిన ప్రహేళిక భర్త రాసిన కథను చదివింది. కథకు పేరింకా పెట్టలేదు. స్కెచ్ పెన్ తీసి టైటిల్ రాసింది...'శృంగార కథ' ☆